మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 13-08-2025 | సంపుటి : 14 | సంచిక :68 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 13-08-2025 | Volume :14 | Issue:68 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

# లోక్‌సభలో ఖనిజాలు

## గనుల చట్ట సవరణపై కిషన్‌రెడ్డి స్పీచ్ హైలెట్స్



లోక్‌సభలో గనులు, ఖనిజాల (అభివృద్ధి %డ% నియంత్రణ) చట్టంలో కొత్తగా ఆరు సవరణలు ఆమోదం పొందాయి. ఈ సందర్భంగా బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ పలు అంశాలపై వివరంగా, విపులంగా మాట్లాడారు. ఆ డీటేల్స్ తెలుసుకుందాం%౯

2014 కంటే ముందు గనుల రంగం పరిస్థితి: ఆ సమయంలో గనుల కేటాయింపులు పారదర్శకత లేకుండా చీటిల ద్వారా జరిగేవని, ఇది వార్తల్లో తరచూ ఉండేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అప్పటి పాలకపక్షం, రాజకీయ నాయకుల బంధువులు, వారి అనుచరులు గనుల లీజులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

మోడీ సర్కార్ చేసిన సంస్కరణలు: 2014 తరువాత ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి పారదర్శకత కోసం గనుల కేటాయింపులు పూర్తిగా వేలంపాటల ద్వారా మాత్రమే జరిగేలా చట్ట సవరణలు చేశారు. 2015, 2021, 2023లో సవరణలు వచ్చాయి. ఇప్పుడు మరో ఆరు సవరణలు తీసుకొచ్చారు.

సంక్షేమం, ఉపాధి కోసం కొత్త మార్గాలు: మోదీ పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (%ణవీఖీ%) ప్రారంభించారు. ఇది గనుల ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి, ఉపాధి సృష్టికి, ప్రజా సంక్షేమానికి ఉపయోగపడుతోంది. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ఇది అమలు అవుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. అలాగే నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ (%చీవీజు%) ద్వారా గనుల అన్వేషణకు పూర్తి సహకారం అందిస్తున్నామని చెప్పారు.

క్రిటికల్ మినరల్స్‌కు ప్రాముఖ్యత: పునరుత్పత్తి శక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు, హై-టెక్ టెక్నాలజీలకు క్రిటికల్ మినరల్స్ కీలకమని అన్నారు. దేశీయ ఉత్పత్తి పరిమితంగా ఉండటంతో దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్‌ను క్యాబినెట్ ఆమోదించిన తరువాత, దాన్ని సమర్థంగా అమలు చేయడానికి ఈ సవరణలు అవసరమని వివరించారు.

విదేశీ ఒప్పందాలు: ప్రధాని మోదీ ఇతర దేశాలకు వెళ్లినప్పుడు, అక్కడి దేశాధినేతలతో క్రిటికల్ మినరల్స్‌పై చర్చిస్తారని తెలిపారు. %ళూాఖ ఖూాదీ×ూ% ద్వారా విదేశాల నుండి క్రిటికల్ మినరల్స్ తెచ్చుకునే పనిలో ఉన్నామని.. లిథియం కోసం జాంబియా, అర్జెంటీనా వంటి దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని చెప్పారు.

అయితే అభివృద్ధికి ఉపయోగపడే ఈ సవరణలకు ప్రతిపక్షం మద్దతు ఇవ్వలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కొందరు నాయకులు దేశ గనుల రంగంపై, సైన్యంపై, ఆర్థిక వ్యవస్థపై, న్యాయవ్యవస్థపై, పార్లమెంట్‌పై, ఎన్నికల సంఘంపై, మీడియాపై నమ్మకం లేకుండా దేశ అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. మొత్తంగా ఈ సవరణల ద్వారా పారదర్శకత, ఉపాధి, గనుల అన్వేషణ, క్రిటికల్ మినరల్స్ భద్రత వంటి అంశాల్లో కొత్త దశకు తీసుకెళ్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# కొత్త రేషన్ కార్డుదారులకు గుడ్‌న్యూస్..!

## బియ్యం పంపిణీ ఎప్పుడంటే?



వచ్చే నెల అంటే సెప్టెంబర్? నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయనున్నారు. కొత్తగా రేషన్ కార్డులు వచ్చిన వారికి కూడా బియ్యం అందజేయనున్నారు. ఎన్ఎఫ్ఎస్ఏ కార్డులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ?ఇప్పటికే తన కోటా మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా త్వరలో కోటా మంజూరు చేయనుంది. ప్రకృతి వైపరీత్యాలను దృష్టిలో పెట్టుకొని జూన్‌లో ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో జూలై, ఆగస్టు నెలల్లో బియ్యం ఇవ్వలేదు. మూడు నెలలు ముగియడంతో ఇక సెప్టెంబర్ నుంచి బియ్యం పంపిణీ చేయనున్నారు. అయితే ఈ సారి కొత్త రేషన్? కార్డులతోపాటు పాత రేషన్? కార్డుల్లో కొత్తగా మెంబర్లుగా యాడ్ అయిన వారికి కూడా బియ్యం పంపిణీ చేయనున్నారు. 96,060 కొత్త కార్డులకు బియ్యం..

ప్రతినెలా డైనమిక్ కీ రిజిస్ట్రర్?(డీకేఆర్) జనరేట్ చేస్తారు. ఈ రిజిస్ట్రర్ జనరేట్ చేసే సమయానికి ఎన్ని కార్డులు ఉంటే అన్ని కార్డులకు బియ్యం కోటా అలాట్ చేస్తారు. ఏప్రిల్? 25న డైనమిక్ కీ రిజిస్టర్ ?జనరేట్ ?చేసిన నాటికి పెరిగిన రేషన్? కార్డులకు, యాడ్ అయిన మెంబర్లకు మూడు నెలల బియ్యం పంపిణీ చేశారు. ఏప్రిల్ 2025 నాటికి ఉమ్మడి జిల్లాలో 10,17,023 కార్డులు ఉండగా, మేలో లబ్ధిదారులకు బియ్యం అందించారు.

మే 25 నాటికి 10,29,230 రేషన్ కార్డులకు చేరగా, జూన్?లో వారందరికీ మూడు నెలల కోటా బియ్యం అందించారు. 2లో

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్ట్ 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త సెమీ కండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే ఈ యూనిట్లను ఒడిశా, పంజాబ్‌లో సైతం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందుకోసం మొత్తం రూ.4,600 కోట్ల నిధులను కేటాయించింది. మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉత్తరప్రదేశ్ 2లో



# బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసిన బీఆర్ఎస్



హైదరాబాద్, ఆగస్ట్ 12: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కథన భేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కథన భేరి సభను వాయిదా వేసినట్లు తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ కథనభేరి సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు.అసలు అయితే ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కథన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తొలుత నిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది.

# గుక్కపెట్టి ఏడుస్తున్న గురుకుల విద్యార్థిని..

## దగ్గరకు చేర్చుకుని ఓదార్చిన మంత్రి..!



వనపర్తి జిల్లా పర్యటనకు వచ్చిన పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకస్మికంగా గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. కొల్లాపూర్ పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చేరుకున్న మంత్రి, నేరుగా విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇటీవల డైట్ చార్జీలు పెంచిన 2లో

# తెలంగాణ ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై దృష్టి : బండి సంజయ్

ఢిల్లీ: కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగం సీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్షక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 శత్రు ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్‌కు రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను బండి సంజయ్ అభినందించారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ 2లో



## కొత్త రేషన్ కార్డుదారులకు గుడ్‌న్యూస్..! బియ్యం పంపిణీ ఎప్పుడంటే?

ఆ తర్వాత మే 25 నుంచి ఆగస్టు 9 వరకు కొత్తగా 96,060 కార్డులు మంజూరు చేశారు. దీంతో ఉమ్మడి జిల్లాలో రేషన్ కార్డుల సంఖ్య 11,25,290కు చేరింది. ఈ రేషన్? కార్డుల్లో మొత్తంగా 34,05,671 మంది మెంబర్లుగా ఉన్నారు. వీరందరికీ 20,434 టన్నుల బియ్యం అందించనున్నారు.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం

రాజధాని లక్నో మహానగరంలో మెట్రో రైలు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందులో భాగంగా లక్నో మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ దశలో రూ. 5,801 కోట్ల వ్యయంతో 11.65 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. అలాగే అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు కింద రూ. 8,146 కోట్లు కేటాయించాలని భావించింది. దీనిని 72 నెలల్లో పూర్తి చేయాలని గడువు విధిస్తూ కేబినెట్ నిర్ణయించింది.

## తెలంగాణ ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై దృష్టి : బండి సంజయ్

కేసులను పరిష్కరించి, శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న శత్రు ఆస్తుల(ఎనిమీ ప్రాపర్టీస్) సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

## గుక్కపెట్టి ఏడుస్తున్న గురుకుల విద్యార్థిని.. దగ్గరకు చేర్చుకుని ఓదార్చిన మంత్రి..!

నేపథ్యంలో మెనూ అమలుపై విద్యార్థులను ఆరా తీశారు.మంత్రి జూపల్లి కృష్ణారావు.. గురుకుల పాఠశాల మొత్తం కలియతిరుగుతూ.. అన్ని అంశాలను స్వయంగా పరిశీలించారు. మంత్రి కృష్ణారావుకు ఓ విచిత్ర అనుభవం ఎదురైంది. ఓ తరగతి గదిలో అభినయ అనే విద్యార్థిని ఏడుస్తూ కూర్చుంది. విషయం గమనించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.. విద్యార్థిని దగ్గరికి వెళ్ళి ఆరా తీశారు. అభినయ అనే విద్యార్థినికి పాఠశాలలో కొత్తగా 5వ తరగతిలో సీటు వచ్చింది. తొలిసారి ఇంటిని వదిలి గురుకులంలో చేరడంతో తల్లిదండ్రులపై బెంగ పెట్టుకుంది. ఈ క్రమంలో విద్యార్థిని అభినయ దగ్గరికి వెళ్ళి స్వయంగా ఓదార్చే ప్రయత్నం చేశారు మంత్రి జూపల్లి.

అభినయ ను కుర్చీలో కూర్చోబెట్టి తాను కింద కూర్చుని మాటలు కలిపారు. గురుకుల పాఠశాలలో అందుతున్న వసతుల గురించి విద్యార్థినికి విన్నవించారు. స్వయంగా తన ఫోన్ నుంచి అభినయ తల్లి వరలక్ష్మికి ఫోన్ చేసి మాట్లాడారు. అనంతరం అభినయను మాట్లాడించారు మంత్రి జూపల్లి కృష్ణారావు. ప్రతీ శనివారం లేదా ఆదివారం స్కూల్‌ను సందర్శించి మీ పాపతో రెండు గంటలపాటు గడిపి వెళ్లాలని మంత్రి కోరారు. ప్రస్తుతానికి పాఠశాలకు వచ్చి కూతురిని చూసి వెళ్లాలని సూచించారు.

విద్యార్థిని అభినయను ఏకంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఓదార్చడం ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఓపికగా కూర్చొని విద్యార్థినికి భరోసా కల్పించడం అందరినీ ఆకట్టుకుంది. గురుకులాలపై ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటే మంచి ఫలితాలు వస్తాయని విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు.

## విద్యుత్ వినియోగదారులకు మరియు రైతు సోదరులకు ముఖ్య గమనిక

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన సందర్భంగా, ఈరోజు మరియు రేపు మరియు ఎల్లుండి వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న కారణంగా, మీ దగ్గరలో కానీ, మీ ఇంటిలో గాని, తడి చేతుల తో విద్యుత్ పరికరాలను మరియు తీగలను ముట్టుకోకండి.. ముఖ్యంగా బట్టలు ఆరేసే దండంకు విద్యుత్ వైర్లు తాకకుండా చూసుకోండి, విద్యుత్ స్తంభాలకు బట్టలు ఆరవేయడానికి దండాలు గాని ఎలాంటి తీగలనుగాని కట్టకండి,విద్యుత్ ప్రవహిస్తున్న వైర్లకు ఎలాంటి అతుకులు లేకుండా చూసుకోండి, ఒక వేళ అలాంటి అతుకుల వైర్లను ఉంటే వెంటనే అనుభవం ఉన్న ఎలక్ట్రీషియన్ తో మార్పించండి,

ఆరుబయట విద్యుత్ స్తంభాలను తాకకండి, మరియు రైతులు ట్రాన్స్ఫార్మర్ల దగ్గరికి వెళ్లకండి, మీయొక్క స్టార్టర్ డబ్బాలను నీటిలో తడవకుండా పైకి ఏర్పాటు చేసుకోగలరు, స్టార్టర్ డబ్బాలు ఇనుపవి కాకుండా పీ.వీ.సి డబ్బాలను ఏర్పాటు చేసుకోండి. ఆరు బయట ఉన్న కరెంటు స్తంభాలను ముట్టుకోకండి,


మీ కనుచూపు మేర ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగి నట్లయితే, చెట్ల కొమ్మలు తగులుతున్నట్లయితే,కరెంటు తీగలు తెగిపడినట్లయితే, విద్యుత్(కరెంటు) ద్వారా ఎలాంటి ప్రమాదం ఉందని తెలిసిన వెంటనే మీ యొక్క కరెంట్ ఆఫీస్ కి కానీ, మీ లైన్ మెన్ కు కానీ, మీ ఏ .ఈ. గారికి కానీ తెలియజేయగలరు

## ఉప్పల్ పోలీస్ స్టేషన్ నూతన సి ఐ ( ఎస్ హెచ్ ఓ ) గా బాధ్యతలు స్వీకరించిన కె. భాస్కర్




**ఉప్పల్ ఆగస్టు 12 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ ( నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్) సి. ఐ.గా భాస్కరను నియమిస్తూ రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎలక్షన్ రెడ్డిని కమిషనర్ కార్యాలయానికి అటాచ్ చేసిన విషయం విధితమే. మంగళవారం నూతన సి ఐ గా భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తనకు తెలియజేయాలని అన్నారు. సిఐ గారు బాధ్యతలు చేపట్టిన భాస్కర్ గతంలో నల్గొండ జిల్లాలో, బాలానగర్ సి.ఐ. గా పని చేశారు. సీఐ గా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్ ను పోలీస్ స్టేషన్ డి ఐ. రామలింగారెడ్డి, ఎస్.ఐ.లు సిబ్బంది కలిసి అభినందనలు తెలియజేశారు.

## శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన వాళ్లు పాల్గొన్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు



**ఉప్పల్, ఆగస్టు 12 ( నమస్తే హైదరాబాద్ ):** హబ్సిగూడ డివిజన్ గణేష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి దేవాలయం లో శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగి రెడ్డి ,తాఫిక్ ,ఆకారపు అరుణ్,కంది శ్రవణ్ రెడ్డి,గరిక సుధాకర్, రాఘవేంద్రస్వామి మఠం మేనేజర్ ఏం.న్ .రమేష్ ఆచార్ ,



విచరణకర్త బండి వినయ్ ,ఏం.రమేష్ ,గురు రాజా ,విజయ్ విట్టల ,శ్రీనివాస్ దేశాయ్ ,అనుమేష్ కులకర్ణి ,కేశవ్ ,బార్తెస్ ,ఉపేందర్ రెడ్డి, వాళ్ళపు శ్రీకాంత యాదవ్ ,రాజి రెడ్డి,పేట మురళీ ముదిరాజ్ ,ధర్మేందర్ నాయక్ ,సంద్యా రాణి,బెస్త భాస్కర్,జిల్లు (బురన్ )అశోక్,గడం నరసింహ ముత్యాల జంగయ్య,బాబురావు, కిషోర్ ,సంపత్ ,సచిన్,సందీప్, భాస్కర్,జంగయ్య,అరుణ్ సాయి, రామరాజ్, చింటూ, సలీమ్ మెంగా శోభా, అంబికా,పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ ఆగస్టు 12 నమస్తే హైదరాబాద్** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాల్లో ఉండే ప్రజలు వెంటనే దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. గత కొన్ని రోజులుగా వరంగల్, హన్మకొండ, జయశంకర్ భూపాపల్లి జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఎంపీ సూచించారు.

ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాపార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళరాదన్నారు. నది, నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు.

ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ నంబర్లకు లేదా స్థానిక అధికారులకు సమాచారం అందించవలసిందిగా ఎంపీ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విభాగాలు, రక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కూడా సూచించారు.

## జనప్రియ టౌన్షిప్ లోని డ్రైనేజీ సమస్యకు అతిత్వరలో శాశ్వత పరిష్కారం : మందముల పరమేశ్వర్ రెడ్డి

### “బస్తీ బాట లో గుర్తించిన ప్రధానసమస్యల పరిష్కారానికై పరమేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, ఆగస్టు 12 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్తీ బాట కార్యక్రమంలో గుర్తించిన ప్రధాన సమస్యల పరష్కారం కోసం మంగళవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ని నెమలి అనిల్ కుమార్ కలిసి పలు సమస్యలను వివరించి వినతిపత్రాలని అందజేయడం జరిగింది,సానుకూలంగా స్పంచించిన పరమేశ్వర్ రెడ్డి వెంటనే అధికారులతో మాట్లాడి ప్రధాన సమస్యగా ఉన్న జనప్రియ టౌన్షిప్ డ్రైనేజీ వ్యవస్థను మార్చేవిధంగా త్వరలో బాక్స్ డ్రైనేజీ ఎక్సటెన్షన్ పనులను మొదలుపెట్టాలని కోరారు,ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తండ్రా శ్రీకాంత్ రెడ్డి ,జనప్రియ టౌన్షిప్ అసోసియేషన్ సభ్యులు గణేశ్ ,ఆంథోనీ ,దయాకర్ రెడ్డి ,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాలు

### –ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 12 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ గణేష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి దేవాలయం లో శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కాలేరు జై నవీన్, బోసాని పవన్ కుమార్, మాజీ కౌన్సిలర్ కైలాష్ పతి గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ బి కాలనీ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, ఆగస్టు 12 ( నమస్తే హైదరాబాద్ ):** రోడ్డుభవనాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి లతో కలిసి హెచ్ బి. కాలనీ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియను ఆపాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. హెచ్ బి కాలనీ కమ్యూనిటీ హాల్ ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వారు వేలం వేయుటకు నిర్ణయం తీసుకొని ముందస్తు జాగ్రత్తగా కాలనీల సంక్షేమ సంఘాలకు కెవిఎట్ పిటిషన్ వేసి నోటీసులు ఇవ్వడం జరిగిందని, కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి, ఈ కమ్యూనిటీ హాల్ ని కాపాడి జీహెచ్ఎంసీ కి అప్పగించి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరడం జరిగింది. హౌసింగ్ బోర్డ్ డిపార్ట్మెంట్ వారు అట్టి కమ్యూనిటీ హాల్ ను అమ్మడానికి నిర్ణయించి ముందు జాగ్రత్తగా మా పై కెవిఎట్ పిటిషన్ ఫైల్ చేసి, స్థానిక కాలనీల సంక్షేమ సంఘాలకు నోటీసులు ఇవ్వడం జరిగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి, కమ్యూనిటీ హాల్ ని కాపాడవలసిందిగా కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి లతో కలిసి వివరించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సానుకూలంగా స్పందించి సమస్యపై సమగ్ర



పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫేజ్-2 అధ్యక్షులు వెంకటాచారి, ఫేజ్-1అధ్యక్షులు శివరాంప్రసాద్, గోవిందరెడ్డి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి

### వర్షాల నేపథ్యంలో జాగ్రత్త లు పాటించండి
### ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం (నమస్తే హైదరాబాద్ )**జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో... అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు
భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9052308621 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు
జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలు తక్షణమే తెలియజేసి అధికారులు వెంటనే చర్యలు తీసుకునే విధంగా సహకరించాలన్నారు

## తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ ఐ వి పై అవగాహన కార్యక్రమం

### ు ఇంటర్నేషనల్ యూత్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ









హైదరాబాద్, ఆగస్టు 12 ( నమస్తే హైదరాబాద్ ): తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యూత్ డే సందర్భంగా నగరంలోని బాగ్లింగంపల్లి పార్క్ నుండి ఆర్టీసీ కళ్యాణ మండపం వరకు హెచ్ఐవి పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్థసారధి పాల్గొన్న కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసవి వెంకట్ రెడ్డి( ఐఏఎస్ ), జబర్దస్త్ కమెడియన్స్ బుల్లెట్ భాస్కర్, ఫైమా లు హాజరయ్యారు.రామంతపూర్ హోమియోపతి కాలేజీ ఆవరణలో ఇంటర్నేషనల్ యూత్ డే నిర్వహించారు. ప్రోగ్రాంలో భాగంగా డాక్టర్లు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. గర్భిణులు హెచ్ఐవి పరీక్ష, పుట్టబోయే బిడ్డకు సురక్ష కవచం లాంటిదని పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**పోచారం ఆగస్ట్ 12(నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో గురువారం (12.08.25) నారపల్లి ఏ ఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సాయి హిల్స్, పి అండ్ టి కాలనీ, శ్రీనివాస నగర్, వినాయక నగర్, సంపూర్ణ కాలనీ మెయిన్ రోడ్డు, సాయిరాం నగర్ కాలనీ, క్రాంతి కాలనీ, గ్రీన్లాండ్ కాలనీ, పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 1,2,3, విహారిక కాలనీ రోడ్ 1,2,3,4,5, కాకతీయ నగర్, ధరణి కాలనీ. మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కోరుముల్ల విలేజ్, ముక్తా విలేజ్, తేనెగూడం విలేజ్, 2 బి హెచ్ కే, బాలాజీ నగర్, సదతల్లిగూడ, సుప్రభాత టౌన్షిప్, ఓ యూ కాలనీ, కోరెమ్ముళ్ళ ఎక్స్ రోడ్.
విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## స్వామి వివేకానంద విగ్రహ శుభ్రత



**ఘట్ కేసర్ ఆగస్ట్ 12 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్ కేసర్ మున్సిపల్ పరిధి లో బిజెపీ రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశానుసరం ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సూచన మేరకు మున్సిపల్ బిజెపి మహిళా మోర్చ సభ్యులు కొన్నె మాధవి, సి.చంద్రకళ, మహిళా మోర్చ ఆధ్వర్యంలో హారఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తి ప్రాధత స్వామి వివేకానంద విగ్రహం శుభ్రం చేసి పూల మాల వేసి నివాళులర్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కోమ్మిడి శోభా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మా రెడ్డి , మున్సిపల్ ఉపాధ్యక్షులు రామతీర్థ, పాడిగం వీరేశం, కోశాధికారి నరేష్ ముదిరాజ్, సినియర్ నాయకులు కొమ్మిడి దామోదర్ రెడ్డి, బేలె సురేష్, కట్ట మధుసూదన్ రెడ్డి, మహిళా మోర్చ సభ్యులు, స్థానిక బూత్ అధ్యక్షులు ఆకుల పద్మ, యువజన సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## చిల్కానగర్ డివిజన్ లో సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

### -సిసి రోడ్డు నిర్మాణ పనులో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు : కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్, ఆగస్టు 12 ( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి రాఘవేంద్ర నగర్ కాలనీలో సుమారు 17 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి , కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బీరప్ప గడ్డ బాలు, బంటి గౌడ్, రాఘవేంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సభ్యులు రవి వర్మ, కృష్ణారెడ్డి, వి బి ఎస్ కే. భాస్కరరావు, సత్యనారాయణ, గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు జిల్లాల డిఆర్ డిఓ అధికారులు, ప్రతినిధులతో సమీక్ష సమావేశం






**నమస్తే హైదరాబాద్ :** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, జనగామ, వరంగల్ జిల్లాల డి ఆర్ డి ఓ అధికారులు, ప్రతినిధులు, నియోజకవర్గానికి చెందిన ఏపిఎం లు పాల్గొన్నారు.సమావేశంలో నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు స్థితి, ప్రాజెక్టుల పురోగతి, మౌలిక సదుపాయాల మెరుగుదలపై విపులంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం వంటి అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే.సూచించారు.డిఆర్డిఓ ప్రతినిధులతో మాట్లాడుతూ, ఆ సంస్థ చేపడుతున్న ప్రాజెక్టులు, రక్షణ సాంకేతికత, వాటి స్థానిక ఉపయోగాలపై అవగాహన పెంచాలని, స్థానిక యువతకు శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఏపీఎం లతో చర్చిస్తూ, మండలాల వారీగా జరుగుతున్న పనుల పురోగతి, సమస్యలు, అవరోధాలపై పూర్తి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు.ప్రతి ప్రాజెక్ట్, ప్రతి పథకం సమయానికి పూర్తవ్వాలి. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పష్టం చేశారు..

## రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు హౌస్ అరెస్ట్



**ఉప్పల్, ఆగస్టు 12 ( నమస్తే హైదరాబాద్):** బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి అక్రమ కూల్చివేతకు నిరసనగా మహిళా సంఘాలు "చలో పెద్దమ్మ గుడి" సామూహిక కుంకుమార్చన కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. మంగళవారం తెల్లవారుజామున కార్పొరేటర్ ను హౌస్ అరెస్ట్ చేశారు. కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యగా రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావును ఉప్పల్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ చర్యపై మహిళా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల కాలంగా జూబ్లీహిల్స్ లో ఉన్న పెద్దమ్మ గుడిని ప్రభుత్వం కూల్చివేయడం హిందువుల మనోభావాల్ని దెబ్బతీయడమేనన్నారు.

## జీవితంలో ఎదగడానికి అనుక్షణం పోరాటం చేస్తూ ముందుకు సాగాలని ప్రయత్నించే మనిషి కూడా ఒక ఒంటరే



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన డాక్టర్ సుధాకర్ ఒక మంచి ఆలోచన వర్షం వచ్చేముందు గర్జించి స్వాగతం పలుకుతున్న మేఘం కూడా ఒంటరే.
చీకటిని చీల్చుకొని తన ప్రకాశవంతమైన కిరణాలతో పుడమిని ముద్దాడే సూర్యుడు కూడా ఒంటరే.
కూని రాగాలు తీస్తూ తన తోడు కోసం అనంతదూరాలకు వెళ్ళి చెట్టుకొమ్మలో సేదదీరుతున్న కోయిల కూడా ఒంటరే.
ఆకాశంలో చుక్కలు వచ్చేవరకు బిక్కుబిక్కుమంటూ ఎదురుచూస్తున్న చంద్రుడు కూడా ఒంటరే.
దూరాన ఉన్న పంట పొలాలు ఆకు పచ్చ పరదను కప్పుకోగా చూసి మైమరిపించే మన మనసు కూడా ఒంటరే.
తీరానికి చేరుకోవాలన్న ఆశతో తన అలలతో అనునిత్యం పోరాడుతున్న సముద్రం కూడా ఒంటరే.
జీవితంలో ఎదగడానికి అనుక్షణం పోరాటం చేస్తూ ముందుకు సాగాలని ప్రయత్నించే మనిషి కూడా ఒక ఒంటరే.
జి.సుధాకర్
రైటర్,

## ఘనంగా జర్నలిస్ట్ నవీన్ కుమార్ బర్త్ డే వేడుకలు



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** ప్రముఖ జర్నలిస్ట్ నవీన్ కుమార్ తన పుట్టినరోజును మంగళవారం కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు రాజకీయ ప్రముఖులు, సహచర జర్నలిస్టులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.
నవీన్ కుమార్ తన కెరీర్‌లో చూపిన వృత్తి నైపుణ్యం, అంకితభావం పట్ల ఆయన సహచరులు ప్రశంసలు వ్యక్తం చేశారు. పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ పాలపాటి దీన్నేఆంజనేయ స్వామి దేవస్థానం లో వరలక్ష్మీ వ్రతం


### ఘనంగా నిర్వహించిన విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార విభాగం పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు




శ్రీ సత్యసాయి జిల్లా నల్లచెరువు మండలం శ్రీ పాల వాటి దీన్నే ఆంజనేయ స్వామి దేవస్థానం నందు విశ్వ హిందు పరిషత్ ధర్మ ప్రచార విభాగం లో భాగంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం అంగరంగ వైభవంగా జరిగినది. మహిళలు పురుషులు గ్రామటోలీల సభ్యులు అలాగే మండల టోలి సభ్యులు అందరూ కూడా అమ్మవారి వ్రతంలో పాల్గొనడం జరిగినది ఇందుకు ముఖ్య అతిథులుగా శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి హరే సముద్రం నరేంద్ర కుమార్ జిల్లా నుండి 75 జాకెట్లు 20 కండువాలు తీసుకురావడం జరిగింది వీరు ముఖ్యవక్తిగా వచ్చారు అలాగే సత్యసాయి జిల్లా సేవా ప్రముఖు ఎల్ శ్రీనివాస నాయుడు అతిథిగా వచ్చారు మన టిడిపి కన్వీనర్ రాజశేఖర్ అన్న భోజన వసతి మొత్తము మరియు స్వామివారికి సంభావన ఇవ్వడం జరిగినది అలాగే 50 జాకెట్లు 50 డజన్లు గాజులు వాయనం ఇవ్వడం జరిగినది మన ఆంజనేయ స్వామి దేవస్థానం అర్చకులు శ్రీ ఆంజనేయ దాసు టెంకాయలు 5 తమల పాకులు నాలుగు కట్టలు అందించారు ఆర్ఎంపీ డాక్టర్ ఖ లందర్ సార్ వ్రతానికి గాను పండ్లు మూడు రకాలు తెప్పించడం జరిగినది అరటిపళ్ళు బత్తాయి పళ్ళు జామ పళ్ళు మూడు క్రేట్లు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి గారైనటువంటి హరే సముద్రం నరేంద్ర కుమార్ వచ్చి జ్యోతి ప్రజ్వలన గావించి ఓంకారం ఎం వైదిక మంత్రం విజయ మహా మంత్రం శ్రీరామ జయరామ జయజయరామ అని 13 సార్లు మన శైలి లో అందరి నోట పలికించారు తరువాత పురోహితులు శివకుమార్ స్వామి వారు వ్రత కార్యక్రమం ప్రారంభించారు అందరి గోత్రనామాలు అడిగి చెప్పించారు అందరి చేతులకు రక్షా కంకణం కట్టించాడు అలాగే అందరి చేత కుంకుమార్చన చేయించినాడు అలాగే విశ్వహిందూ పరిషత్ మండల టోలి సభ్యులు ప్రముఖ శ్రీరాములు సహ ప్రముఖ రామాంజనేయులు సూర్యనారాయణ అన్నగారు కదిరి గోరక్ష ప్రముఖ శ్రీ సాయి కుమార్ కదిరి ప్రఖండ సభ్యులైనటువంటి అంబూరు వెంకటరమణ రావు నల్లచెరువు మండల అధ్యక్షులు రాంజీ రావు గ్రామ టోలీల బాధ్యత గల మహిళలు పురుషులు పాల్గొన్నారు మహిళామూర్తులు7 సుమారు 100 మందికి పైగా మహిళలు 40 మంది పురుషులు వరలక్ష్మీ వ్రతం కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

# కొడకండ్ల మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి







**నమస్తే హైదరాబాద్ :** కొడకండ్ల మండలం రంగాపారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సోమారపు ఉప్పలయ్య, మరియు సోమారపు యకయ్య ఆటో డ్రైవర్ రోడ్డుప్రమాదంలో గాయపడగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి ప్రారమర్శించడం జరిగింది. కొడకండ్ల మండల కేంద్రంలో అందే రాములు, మొండ్రై గ్రామంలో బూర్గుల కొండయ్య, మైదం చెరువు తండా లో బానోత్ వాలి పరామర్శించి వారి కుటుంబాలకు ప్రఘాడసానుభూతి తెలిపి ఆర్థిక సహాయం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి వెంట. మండల అధ్యక్షులు, యువజన అధ్యక్షులు, పార్టీ పట్టణ మరియు మండల సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, ఉన్నారు.

# పాల్కురికి సోమనాథుని స్మృతివనంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పర్యటన శుభ్రత, భద్రతపై ప్రత్యేక దృష్టి.




**నమస్తే హైదరాబాద్ :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాలకుర్తి పట్టణంలోని పాల్కురికి సోమనాథుని స్మృతివనంను సందర్శించారు. తెలుగు సాహిత్యంలో అపూర్వ కీర్తి సంపాదించిన విశ్వమహాకవి పాల్కురికి సోమనాథుని జ్ఞాపకార్థంగా నిర్మించిన ఈ స్మృతివనం ఆధ్యాత్మిక, సాంస్కృతికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశం. సందర్శన సందర్భంగా ఎమ్మెల్యే స్మృతివనంలోని ఉద్యానవనం, సాహిత్య ప్రదర్శనశాల, విగ్రహాలు, స్మారక కట్టడాలను పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఇంత పవిత్రమైన ప్రదేశంలో అసంగీకార చర్యలు జరుగుతుండటం విచారకరం. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని వెంటనే గుర్తించి, వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులను కోరుతున్నట్లు తెలిపారు..అలాగే, స్మృతివనాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, పర్యాటకులు, భక్తులు సౌకర్యవంతంగా దర్శించుకునేలా శుభ్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. స్మృతివనం అందాన్ని కాపాడేందుకు క్రమం తప్పని పర్యవేక్షణ అవసరమని, స్థానిక ప్రజలూ ఈ పవిత్ర స్థల గౌరవాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉప్పల్ రహదారి పనులపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### రేపటి నుంచే పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశం

### ఫలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ





**ఉప్పల్, ఆగస్టు 12 ( నమస్తే హైదరాబాద్):**ఉప్పల్ లో ప్రధాన రోడ్డు సమస్య పరిష్కారం కానుంది. గుంతలు పడ్డ రహదారితో ప్రజల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. రోడ్డు నిర్మాణం, అభివృద్ధి, మరమ్మతు పనుల విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ గా తీసుకోవడంతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది.రేపటి నుంచే రోడ్డు పనులను సమన్వయంతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, జీహెచ్ఎంసి అధికారులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.
ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ రోడ్ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. వీరిద్దరూ కూడా సానుకూలంగా స్పందించారు.
పరమేశ్వర్‌రెడ్డి సోమవారం ఈ రోడ్డును జీహెచ్ఎంసీకి అప్పగించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరడంతో సానుకూలంగా స్పందించిన విషయం తెలిసిందే. మంత్రి వెంకటరెడ్డి ఆదేశాలతో జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ రహదారిని నిర్మించేందుకు ఒకే చెప్పారు.
మంగళవారం పరమేశ్వర్‌రెడ్డి ఆర్ అండ్ బీ చీఫ్ ధర్మారెడ్డిని సైతం కలిసి ఉప్పల్ రోడ్డు విషయాన్ని వివరించారు. ఎలివేటెడ్ కారిడార్‌తో సంబంధం లేకుండా రోడ్డు నిర్మాణం, అభివృద్ధి, మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని కోరారు. దీంతో ధర్మారెడ్డి సైతం పనులను చేపట్టేందుకు ఒకే చెప్పారు.
- ఉప్పల్ రహదారి అసలు నేపథ్యం ఇది.....
ఉప్పల్ -నారపల్లి మధ్యలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి అధ్వాన్నంగా మారింది. వర్షాకాలంలో వరద, బురద.. వేసవిలో దుమ్ము చెలరేగుతుంది.
ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బీ కంట్రోల్‌లో ఉంది. ఏదైనా రోడ్డు అభివృద్ధి, మరమ్మతు పనులనే ఈ రెండు విభాగాలే చేపట్టాలి. ఉప్పల్‌లో ఈ రెండు విభాగాలు ఎలాంటి పనులను చేపట్టకపోవడంతో రహదారి పరిస్థితి దుర్భరంగా ఉంది. ఇదే విషయాన్ని ముందుగా పరమేశ్వర్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్ నుంచి ఎన్‌ఓసీ తీసుకొని ఈ పనులను జీహెచ్ఎంసీకి అప్పగించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించడమే కాకుండా వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారి ధర్మారెడ్డికి మంత్రి ఇదే విషయాన్ని చెప్పారు.
సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. పరమేశ్వర్‌రెడ్డి చూపిన చిన్న చొరవతో లక్షలాది మంది కష్టాలు తీరనున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి చేసిన కృషి ఫలించింది.

# ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపిలో చేరికలు



**నమస్తే హైదరాబాద్ :** మండలం లోని అంకభూపాలపురం గ్రామానికి చెందిన 6 కుటుంబాల వారు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైసీపీ పార్టీకి రాజీనామా చేసి ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో మంగళవారం చేరారు.

ముందుగా పార్టీలో చేరిన ప్రగడ మాలకొండయ్య, ప్రగడ నర్సింగరావు, ప్రగడ మాల్యాద్రి ప్రగడ మాధవ, నారాయణ వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యాశాఖ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి మరియు సంక్షేమాన్ని చూసి తెలుగుదేశం పార్టీ ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలియజేశారు. పాత కొత్త నాయకులు అందరూ కలిసి పార్టీ బలోపేతాని కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు నియోజకవర్గం లో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై వైసీపీ పార్టీ రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని భవిష్యత్తులో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీలో కష్టపడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామంలో కృషి చేస్తామని పార్టీలో చేరిన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు ప్రగడ శ్రీనివాసులు, ప్రగడ మోహన్ పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్




**నమస్తే హైదరాబాద్ :** స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు అన్నారు. మంగళవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో స్పందన జూనియర్ కళాశాలలో 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చదువుతూ పోరాడు- చదువుకై పోరాడు అని భారత దేశంలో విద్యార్థుల కొరకు ఏర్పాటు చేయబడ్డ తొలి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అది విద్యార్థి ఉద్యమ పోలికేక అని స్వాతంత్ర ఉద్యమంలో ఆ తర్వాత అనేక ప్రజా ఉద్యమాలలో కార్యకర్తలు ఆత్మబలిదానం చేశారని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదించి విశాఖ ఉక్కు సాధనలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు ఆత్మబలిదానం వల్లనే సాధించబడ్డదని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు కళాశాలలో ప్రభుత్వం ఆయా కాలేజీల్లో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న నాలుగువేల కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమిటీ సభ్యులు కొమ్మరాజు వెంకట్ మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు నాటి పోరాట యోధుల వారసులని ఇటీవల కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టినందుకు ప్రయత్నం చేస్తున్నదని విద్యను కాషాయికరణ చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను సహించబోమని ఆయన అన్నారు. కార్యక్రమంలో చిలక రాజు శ్రీను ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, తులసి, సాయి, రఘు, సందీప్,యశ్విత, రూప, మైథిలి, తేజశ్రీ పాల్గొన్నారు.

# తూకంలో తేడా వస్తే చర్యలు తప్పవు

పలాస, ఆగస్టు 12 తూకంలో తేడాలు వస్తే కఠినచర్యలు తప్పవని తూనికల కొలతలశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ పి.చిన్నమ్మ హెచ్చరించారు. మంగళవారం పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో కిరాణా, చికెన్, మాంసం, చేపల షాపుల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొత్తం 14 కేసులు నమోదు చేశారు. అసిస్టెంట్ కమిషనర్ చిన్నమ్మ మాట్లాడుతూ 'వినియోగదారులకు నాణ్యమైన సరకులతోపాటు తూకం సక్రమంగా ఉండాలి. జిల్లావ్యాప్తంగా నిరంతరంగా తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తాం. పలాస-కాశీబుగ్గలో ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయి. మూడు చేపల దుకాణాలు, ఆరు కిరాణాషాపులు, రెండు చికెన్ దుకాణాలు, ఒక్కో ఫ్రూట్‌షాపు, హార్డ్‌వేర్, ఫర్నీచర్ దుకాణాల్లో తనిఖీ చేశాం. తూకాల్లో తేడా రావడంతో కేసులు నమోదు చేశాం. కాటాలకు ఏటా ప్రభుత్వ ముద్రలు వేసుకోవాల'ని తెలిపారు. కాటా వర్కర్లు, సిబ్బంది కుమ్మక్కవుతున్నట్లు తమకు ఫిర్యాదులందుతున్నాయని, ఇకపై అవకతవకలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. దాడుల్లో శ్రీకాకుళం ఇన్‌స్పెక్టర్, పలాస ఇన్‌చార్జి ఎ.బలరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ చదువరులతోనే సాధ్యం

### డిజిటలీకరణకి, కృత్రిమ మేథకి పెద్దపీట వేసే గ్రంథాలయాలను భవిష్యత్తు దిక్సూచిగా వాడుకోవాలి
### -డా.ఎం.డి.రియాజ్, తెలంగాణా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్






**ఉప్పల్, ఆగస్టు 12 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తెలుగు గ్రంథాలయ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా తెలంగాణా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ పీఠాధిపతి, చైర్మన్ డా. ఎం.డి.రియాజ్ హాజరయ్యారు. గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలని వాటిని భవిష్యత్తుకి దిక్సూచిగా వాడుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ముఖ్య అతిథిని సభకి డా.జి.తిరుపతయ్య పరిచయం చేశారు. ముఖ్య అతిథి డా.రియాజ్ మాట్లాడుతూ పుస్తక పఠనం వ్యసనం అవ్వాలని, ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ చదువరులతోనే సాధ్యమని సూచించారు. విద్య ద్వారానే వ్యక్తిత్వ వికాసం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, సామాజిక సేవాభావం అంకురిస్తాయని పేర్కొన్నారు. డిజిటలీకరణకి, కృత్రిమ మేథకి పెద్దపీట వేసే గ్రంథాలయాలు నేటి ఆవశ్యకతగా పేర్కొన్నారు.

సభా నిర్వాహకులు తెలుగు సహాయాచార్యులు జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ భారత గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ సేవలను ప్రస్తావించి, పుస్తకపఠనం, సాహిత్య అధ్యయనం ఆవశ్యకతని సమ్మిళిత సమాజాభివృద్ధి మార్గాన్ని వివరించారు. గ్రంథాలయ అధికారి డా.ఆర్. చంద్రసాగర్ కళాశాల ఓ ఎన్ ఓ ఎస్ , ఎన్ డి ఎల్ ఐ రిజిస్ట్రేషన్లను గూర్చి, కళాశాల గ్రంథాలయ ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా వ్యాసరచన వంటి వివిధ పోటీలను, పుస్తక ప్రదర్శనని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.సిహెచ్ సత్యనారాయణ, కె.గీత,, పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు, డా.పి.వెంకటేశ్వర్లు తదితరులు, విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష.





**నమస్తే హైదరాబాద్ :** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నియోజకవర్గానికి చెందిన అంగన్వాడీ సీడీపీవోలు, సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారులకు అందజేస్తున్న పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, శుభ్రత, తాగునీటి సదుపాయాలు, పిల్లల అభివృద్ధి కార్యక్రమాలపై విపులంగా చర్చ జరిగింది..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉండాలి. ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీపడకూడదు. పిల్లల ఆరోగ్యం, అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం అనేది అస్సలు ఉండకూడదు" అని సూచించారు..అంగన్వాడీ సిబ్బంది గర్భిణీ స్త్రీలు, పిల్లలకు సమయానికి ఆహారం అందజేయాలని, పిల్లల బరువు, ఎత్తు వంటి ఆరోగ్య రికార్డులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు..

సమావేశంలో సీడీపీవోలు, సూపర్వైజర్లు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సీడీపీవోలు, సూపర్వైజర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సరస్వతి నగర్ కాలనీ పార్క్ అభివృద్ధి పనులను కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### ఎమ్మెల్యే సహకారంతో 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించిన కార్పొరేటర్





**నాచారం, ఆగస్టు 12 ( నమస్తే హైదరాబాద్)** నాచారం డివిజన్ పరిధిలోని సరస్వతీ నగర్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పార్క్ అభివృద్ధి పనులను నాచారం కార్పొరేటర్ శాంతి సాహిత్యం శేఖర్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాచారం సరస్వతీ నగర్ కాలనీలో ఉన్న పార్క్ స్థలం ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉండేదని, పార్కు అభివృద్ధి కొరకు సుమారు 4 సంవత్సరాల క్రితం 16 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ ఎంతకీ పనులు ప్రారంభించకపోవడంతో చివరకు మంజూరైన నిధులు వెనక్కి వెళ్లిపోయినట్లు తెలిపారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో తిరిగి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందని వివరించారు. ఎట్టకేలకు పార్క్ అభివృద్ధి పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ ఏలాంటి ఆలస్యం లేకుండా తొందరగా పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు పార్కును అందుబాటులోకి తీసుకురావాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. ఈ. బాలకృష్ణ, ఏ ఈ. వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, సరస్వతీ నగర్ బాపూజీ నగర్ కాలనీవాసులు, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రూ.5,801 కోట్లతో లక్నో మెట్రో

లక్నో: రూ.5,801 కోట్ల అంచనా వ్యయంతో లక్నో మెట్రో ప్రాజెక్ట్ ఫేజ్-1బి కి కేంద్ర క్యాబినెట్ మంగళవారంనాడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. లక్నో ప్రజా రవాణా వ్యవస్థను విస్తరించడంలో ఇదొక మైలురాయి అని, ఫేజ్-1బి వినియోగంలోకి రాగానే లక్నోకు 34 కిలోమీటర్ల మేర యాక్టివ్ మెట్రో నెట్‌వర్క్ అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మోదీ నాయకత్వం భేష్ : యోగి కేంద్ర మంత్రి వర్గం తాజా నిర్ణయంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ అభివృద్ధిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాత్రను ప్రశంసించారు. మోదీ విజయవంతమైన నిర్దేశకత్వం, నిరంతర సహకారంతో ఈరోజు ఉత్తరప్రదేశ్ అసాధారణ అభివృద్ధి జర్నీ సాగిస్తోందన్నారు.



# స్వాతంత్ర్య వేడుకలకు సమాయత్తం అవుతున్న ఏ.కే.యూ. ప్రాంగణం

## -ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో క్యాంపస్ ర్యాలీ ఏర్పాటు




**నమస్తే హైదరాబాద్ :** ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా ఈ నెల 15వ తేదీ శుక్రవారం నిర్వహించ నున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం కోసం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సమాయత్తం అవుతోంది. ఇందులో భాగంగా స్థానిక ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబుల సూచనల మేరకు మంగళ వారం ఏ.కే.యూ.ప్రాంగణంలో పిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి ఆధ్వర్యంలో క్యాంపస్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, సిబ్బంది జాతీయ జెండాలను చేత పట్టుకొని స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, భారత మాతాకీ జై అంటూ నినదిస్తూ ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో కలియ తిరిగారు. ఈ సందర్భంగా ఏ.కే.యూ. కళాశాల పిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాటి స్వాతంత్రోద్యమ కాలంలో ఎందరో త్యాగ ధనులు అశువులు బాశారని, వారి కృషి ఫలితమే ఈనాడు అఖండ భారతావనిలో ప్రజలు స్వేచ్ఛా, స్వాతంత్ర్యలతో జీవిస్తున్నారని అన్నారు. నేటి యువతరం కూడా భారతావని లో అభివృద్ధి, సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఆగస్టు15వ తేదీన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణం నందు జరిగే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రొఫెసర్ నిర్మలామణి సూచించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ ప్రత్యేక సందేశం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ ఏ. భారతీ దేవి, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తోపాటు పలువురు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొజిషన్ సర్టిఫికెట్లు కోసం లబ్ధిదారుల్ని తప్పుకోవద్దు - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :** , మండలంలోని అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , పంచాయతీరాజ్ శాఖ మంత్రికొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రినారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని దానికి తగ్గట్లు అధికారులు అందరూ పనిచేసి కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. గ్రామాలలో ముఖ్యంగా నూతనంగా ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు త్వరితగతిన పొజిషన్ సర్టిఫికెట్లను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.పంచాయతీరాజ్ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లో అభివృద్ధి పనులను ఎటువంటి ఆటంకాలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో మౌలిక వసతులైన రోడ్లు డ్రైన్లు నిర్మాణానికి అవసరమైన అంచనాలను తయారు చేయాలని అధికారులు సూచించారు.అనంతరం ప్రజల దగ్గర నుంచి ఆయనఅర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన కుఎంపీడీవో ఎంపీపీ



జడ్పిటిసి లు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. లావణ్య, ఎంపీపీ ఇంటూరి సుశీల, జడ్పిటిసి తొట్టెంపూడి అనసూయ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# రైతులు గిట్టుబాటు ధరలు కల్పిస్తాం.. ఆర్ ఎం ఎస్. రామారావు





**నమస్తే హైదరాబాద్ :** కనిగిరి రోడ్ లో ఉన్న26వ పొగాకు బోర్డు వేలం కేంద్రముకు ఇప్పగుంట క్లస్టర్ నుంచి 829 పొగాకు బేల్లులను అమ్మకానికి నిమిత్తం రైతులు తీసుకొచ్చారు. ఆర్ ఎం ఎస్ రామారావు పర్యవేక్షణ లో పోగాకు వేలం కేంద్రము నిర్వహణ అధికారి కిరణ్ ఎటికేలకు పొగాకు కొనుగోళ్లు మంగళవారం జరిగాయి. ఆర్ఎం రామారావు రైతు నాయకులు, రైతులు, కంపెనీల ప్రతినిధులతో చర్చలు ఏఎస్ కార్యాలయంలో జరిగాయి. పోగాకు కోనుగోల తీరు తెన్నులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆర్ఎం మాట్లాడుతూ రైతుల సమస్యను పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్, ఈడి విశ్వశ్రీ , తదితరుల దృష్టికి సమస్యను తీసుక వెళ్తానని పేర్కొన్నారు.

# నేరేడుచర్ల - మిర్యాలగూడ ఆర్టీసీ టికెట్ల ధరలు పునః సమీక్షించాలి

## సిపిఐ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి




**నమస్తే హైదరాబాద్ :** నేరేడుచర్ల – మిర్యాల గూడకు కేవలం 15 కిలోమీటర్ల దూరం కి వసూలు చేస్తున్న టికెట్ ధరలను పునః పరిశీలించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు మిర్యాలగూడ డిపో మేనేజర్ కు మరియు ఆర్టీసీ ఎండి సంజనార్ కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో పట్టణ ప్రజా సంఘాలకు చెందిన నాయకులతో కలిసి ఆర్టీసీ బస్సు ముందు నిలబడి నిరసన తెలియజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడ కు 15 కిలోమీటర్ల దూరం కి పల్లె వెలుగు బస్సు చార్జి 50 రూపాయలు ఎక్స్ప్రెస్ చార్జి 60 రూపాయలుగా డీలక్స్ చార్జి 70 రూపాయలుగా లగ్జరీ బస్సు చార్జి 95 రూపాయలుగా వసూలు చేస్తున్నారని అదే నేరేడుచర్ల నుంచి కోదాడకు 35 కిలోమీటర్ల దూరం కి కేవలం 40 రూపాయలు ఛార్జి మాత్రమే వసూలు చేస్తున్నారని ఇది ఎక్కడి విడ్డూరమని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఆర్టీసీ ఎండి సజ్జనార్ జోక్యం చేసుకుని టికెట్ల ధరలను పరిశీలన చేసి నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడ కు 30 రూపాయలు చార్జి మాత్రమే వసూలు చేయాలని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినందుకుగాను, పురుషులపై ఇంత భారం మోపడం సమంజసం కాదని మహిళల ఉచిత ప్రయాణ వల్ల బస్సులో కూడా పురుషులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉచిత ప్రయాణం చేసేవారు సీట్లలో కూర్చుంటే టికెట్ కొన్నవారు నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తుందని అందుకొరకు స్త్రీ లకు స్పెషల్ బస్సులు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు రాపోలు నవీన్ కుమార్ నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, సామాజిక కార్యకర్త యారవ సురేష్, తక్కెళ్ళ నాగార్జున, రామ్ సైదులు సిపి ఐ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, ఎస్.కె నాగుల్ మీరా, బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకంలోని మూడు రంగులు, అశోక చక్రం ఏ సందేశాన్ని ఇస్తాయో తెలుసా

స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాన్ని ప్రతి ఏడాది ఆగస్టు 15 న జరుపుకుంటాం. ఈ రోజు మన దేశానికి ఒక చారిత్రాత్మక రోజు. 1947లో ఈ రోజున మన దేశం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందింది. ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధానమంత్రి ఎర్రకోటపై జెండాను ఎగురవేసి.. దేశ స్వాతంత్యం సమరయోధులను తలచుకుని నివాళు లు అర్పిస్తారు. దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

భారత దేశ జాతీయ జెండా త్రివర్ణ పతాకం. ఇది మన స్వాతంత్ర్యానికి చిహ్నం. దీనిలో మూడు రంగులున్నాయి. కాషాయం, తెలుపు , ఆకుపచ్చ రంగులతో పాటు అశోక చక్రం ప్రత్యేకమైన సందేశాన్ని అందిస్తాయి. త్రివర్ణ పతాకంలోని మూడు రంగులకు ఉన్న అర్థం ఏమిటో తెలుసుకుందాం.

త్రివర్ణ పతాకం ఏ సైజ్ లో ఉండాలంటే త్రివర్ణ పతాకం పొడవు .. వెడల్పు 3:2 నిష్పత్తిలో ఉండాలి. దీనికి మూడు రంగులు సమానంగా ఉండాలి. మధ్యలో అశోక చక్రం ఉంటాయి. అశోక చక్రం నీలం రంగుతో మధ్య భాగంలో 24 గీతలతో ఉంటుంది.కాషాయం రంగు అర్థం త్రివర్ణ పతాకం పైభాగంలో కాషాయ రంగు ఉంటుంది. ఈ రంగు దేశ బలం , ధైర్యాన్ని చూపుతుంది. ఇది మన దేశ వీరుల ధైర్యానికి చిహ్నం. ఈ రంగు త్యాగం , దేశభక్తికి చిహ్నంగా కూడా పరిగణించబడుతుంది. తెలుపు రంగుకి అర్థం త్రివర్ణ పతాకంలోని తెలుపు రంగు శాంతి, సత్యానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. ఈ రంగు భారతదేశం శాంతిని ప్రేమించే దేశమని , అహింసను నమ్ముతుందని చూపిస్తుంది. ఈ తెలుగు రంగు మధ్యలో ఉన్న చక్రాన్ని ధర్మ చక్రం లేదా అశోక చక్రం అని అంటారు. ఇది మన దేశ నిరంతర పురోగతికి చిహ్నం.

ఆకుపచ్చ రంగు అర్థం త్రివర్ణ పతాకంలోని మూడవ రంగు ఆకుపచ్చ రంగు. మన దేశ పచ్చదనం, అభివృద్ధికి చిహ్నం. భారతదేశం వ్యవసాయ దేశం. ఈ త్రివర్ణ పతాక రంగు వ్యవసాయం , పచ్చదనం ప్రాముఖ్యతను మనకు గుర్తు చేస్తుంది.

అశోక్ చక్రం ప్రత్యేకత ఏమిటి? త్రివర్ణ పతాకంలోని తెల్లని రంగు మధ్యలో ఉన్న ముదురు నీలం రంగు వృత్తాన్ని అశోక చక్రం అంటారు. ఇది అశోక స్తంభంపై ఉన్న వృత్తం నుంచి తీసుకున్నారు. దీని లోపల 24 గీతలు ఉంటాయి. ఇవి రోజులోని 24 గంటలను సూచిస్తాయి. ఈ గీతల్లో ప్రతి ఒక్కటి ఒక ప్రత్యేకమైన విలువను సూచిస్తుంది. సత్యం, ధర్మం, శాంతి, అహింస వంటివి. అశోక చక్రం నిరంతరం ముందుకు సాగమని బోధిస్తుంది. త్రివర్ణ పతాకానికి ఎప్పుడు జాతీయ హెూదా వచ్చిందంటే ఈ త్రివర్ణ పతాకాన్ని పింగళి వెంకన్న రుపొందించారు.

# ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం



**నమస్తే హైదరాబాద్ :** అఖిల భారత విద్యార్థి సంఘం 90 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక టిఆర్ఎస్ జూనియర్ కళాశాల వద్ద నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ మెండ హర్ష ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మెండ హర్ష మాట్లాడుతూ 1936 ఆగస్టు 12వ తేదీన లక్నో నగరంలో ఆవిర్భావించిన ఏఐఎస్ఎఫ్ గత 90 ఏళ్లుగా విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఎప్పటికప్పుడు విద్యారంగంలో వస్తున్న మార్పులకు విద్యార్థులకు ఉపయోగపడే విద్యా చట్టాలు తీసుకురావడంలో ప్రభుత్వాలపై పోరాడుతూ హాస్టల్ విద్యార్థి సంస్థల పైన నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వాలు విద్యారంగంలో అనేక మార్పు తీసుకొస్తూ విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని అందువలన అనేక ప్రైవేటు విద్య సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ర్యాంకులు రావడం లేదని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ప్రభుత్వాలు ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడంలో విఫలం చెందుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తేజ, మురళి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగులోనికి వచ్చిన విద్యార్థి మృతి



**నమస్తే హైదరాబాద్ :** ఒంగోలు క్విస్ కాలేజీలో విద్యార్థి ఆత్మహత్య, విషయం బయటకి పొక్కకుండా, గుట్టు చప్పుడు కాకుండా యాజమాన్యం చర్యలు.
ఒంగోలు పట్టణంలోని క్విస్
ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ సెకండియర్ చదువుతున్న విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు
రెండు రోజుల క్రితం హాస్టల్ గదిలో ఊరీ వేసుకొనిచేసుకొని మృతి
తాను ఉంటున్న హాస్టల్ దుర్వాసన రావడంతో గమనించిన విద్యార్థులు
హాస్టల్ సిబ్బందికి సమాచారం మృతి చెందిన బీటెక్ విద్యార్థి భాస్కర్ గా గుర్తింపు నెల్లూరు జిల్లా కందుకూరు మండలం అనంతసాగరం గ్రామానికి చెందిన విద్యార్థి...

# అక్రమ అరెస్టులు దురదృష్టకరం

## రేవంత్ రెడ్డి పాలనలో హిందువులకు స్వేచ్ఛ లేదు

## అక్రమ అరెస్టులను ఖండించిన బిజెపి నాయకులు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని పెద్దమ్మగుడి వద్ద కుంకుమ అర్చన కార్యక్రమానికి హిందూ సంఘాల పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కోదాడ బిజెపి నాయకులు బయలుదేరుతున్నారు అనే ముందస్తు సమాచారంతో అరెస్టు చేసి కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెద్దమ్మగుడి దగ్గర కూల్చివేతలు చేపట్టడాన్ని హిందూ సంఘాలు భారీ ఎత్తున వ్యతిరేకించడం జరిగింది , ఈ నేపథ్యంలో హిందూ సంఘాల పిలుపువేరకు చేపట్టబోయే కుంకుమార్చన కార్యక్రమాన్ని అడ్డుకోవడం తెలంగాణ రాష్ట్రంలో దురదృష్టకరమణి భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో హిందువులకు రేవంత్ రెడ్డి పాలనలో స్వేచ్ఛ లేదని బిజెపి నాయకులు ఆరోపించారు..
ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బిజెపి నాయకులు కోదాడ మండల అధ్యక్షుడు గాదరి పుల్లారావు,బీజేపీ జిల్లా నాయకులు మల్లెబోయిన వెంకటేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరగాని రాధాకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి బోయిన జ్ఞానేంద్ర, బిజెపి సీనియర్ నాయకులు భూమా శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# టాబ్లెట్స్ ను పంపిణీ చేసిన అన్నపూర్ణ



**నమస్తే హైదరాబాద్ :** జాతీయ నులిపురుగుల నివారణ"దినోత్సవాన్నిపురస్కరించుకొని పెదకూరపాడు మండలం బలుసుపాడు గ్రామంలోని ఎంపీపీ ఎస్ఎల్ఈ పాఠశాలలో ఆల్బెండజోలం టాబ్లెట్లను పంపిణీ చేశారు గొలుసుపాడు సచివాలయం ఏఎన్ఎం అన్నపూర్ణ. భోజన ఈ సందర్భంగా ఆమె ప్రతి విద్యార్థికి భోజనం తర్వాత ఆల్బెండజోల్ టాబ్లెట్స్ మింగించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు .యు. శ్రీనివాసరావు , టీచర్ . కోటేశ్వరి , క్రస్టర్ సిఆర్ఎంటి శివ పాల్గొనడం జరిగినది.

# ఈ క్రాప్ ను నమోదు చేసుకోవాలి.. ఏవో శేషారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** మండలం లోని నలదలపూర్ కలవల్ల గ్రామలలో వ్యవసాయ అధికారి కె. వి. శేషారెడ్డి ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులను ఉద్యేశిస్తూ ఆధునిక మెళుకువలు యాంత్రీకరణ తో వ్యవసాయ రంగం లో తక్కువ పెట్టుబడి పెట్టి మార్కెట్ కి అనువైన పంట రకాలను ఎంచుకొని ఎక్కువ దిగుబడితో ఆదాయం పెంచుకోవచ్చని సూచించారు. ఈ పంట నమోదు నమోదు వల్ల ఉపయోగాలు వివరిస్తూ గ్రామంలో ఉన్న ప్రతి సెంటు భూమి నమోదు చేయించుకోవాలి కోరారు. వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే, వ్యవసాయ యంత్రాల సర్వే లో స్వచ్చంధంగా పాల్గోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామవ్యవసాయ సహాయకులు బి సాయి చరణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# చెత్త రీసైక్లింగ్ ప్రక్రియను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** అభివృద్ధిని అడ్డుకునేందుకు కొంతమంది ప్రయత్నించడం సిగ్గుచేటని, వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా, వాటిని దాటుకుని కందుకూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతానని ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అలాంటి కుట్రదారులందరికీ కాలమే తప్పక సమాధానం చెబుతుందని వ్యాఖ్యానించారు.పట్టణంలోని గుర్రంవారిపాలెం డంపింగ్ యార్డ్ వద్ద మంగళవారం ఉదయం ఘన వ్యర్థాల బయోమైనింగ్ చెత్త శుద్దీకరణ ప్రక్రియను ఆయన కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డి ఈ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, నార్నే రోశయ్య ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, గుర్రం మాల్యాద్రి, గుర్రం మల్లికార్జున, ఉప్పుటూరి సుబ్బారావు, అత్తోట మధుబాబు, పెంట్రాల సుబ్బారావు, గొంది మాధవరావు, గోనుగుంట మాల్యాద్రి, వెంకటసుబ్బయ్య, గొల్లపూడి శ్రీనివాసరావు, మంగపాటి శ్రీను, తానికొండ శ్రీను, కోటపూరి శీను, తన్నీరు రాజశేఖర్, షేక్ బాషా, మోసంగి ప్రసాద్, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీనివాసరావు బెజవాడ ప్రసాద్, కల్లూరి శైలజ, సయ్యద్ అహ్మద్ భాషా, షేక్ సలాం, ముచ్చు వేణు, రామకోటయ్య, షేక్ రూబీ, మహర్షి శ్రీను, గడ్డం మాలకొండయ్య, సవిడిబోయిన వెంకటకృష్ణ, మురారిశెట్టి సుధీర్, కొత్తూరి వెంకట సుధాకర్, భవనాసి వెంకటేశ్వర్లు, గుమ్మ శివ, మచ్చ మనోహర్ మరియు అన్ని వార్డు అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలో మూడవ యూనిట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలి

జైపూర్, ఆగస్టు 12 వైద్య సిబ్బంది నిర్ణీత సమయంలో మూడవ యూనిట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయా లని సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయ ణరావు పేర్కొన్నారు. మంగళవారం జైపూర్‌లోని ఎస్టీపీపీలో ఆయన పర్యటించారు. ప్రాణహిత గెస్ట్ హౌజ్‌లో అధికారులతో స మావేశం నిర్వహించారు. ప్లాంట్ పనుల గురించి అధికారు లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్లాంటును సంద ర్శించి ప్లాంటు పనితీరును, విద్యుత్ ఉత్పత్తి ఉత్పాదకత గురించి అడిగి తెలుసుకున్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకునే ఉత్సవ కమిటీలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి-

పర్యావరణ రక్షణకు పాటుపడాలి.-

డీజే లు, బాణాసంచా పూర్తిగా నిషేదం.-

మండపాలు రోడ్లపై ఏర్పాటు చేయొద్దు.

సంభందిత శాఖల ముందస్తు అనుమతులు తప్పనిసరి.

నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా



**నమస్తే హైదరాబాద్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకునే వారు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపినారు. త్వరలో రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఉత్సవ కమిటీలు, యువత ముందస్తు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని భద్రత పరమైన చర్యల దృష్ట్యా పోలీసు శాఖ సూచించే నియమ నిభందనలు పాటించాలని ఎస్పి గారు కోరారు. మట్టి గణపతి ప్రతిమను ప్రతిష్టించి పర్యావరణ రక్షణకు బాధ్యతగా ఉండాలని అన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా చేయవద్దు, డీజే లు పెట్టవద్దు, బాణసంచా పెల్చవద్దు అన్నారు. మండపాల ఏర్పాటుకు ముందస్తుగా అన్ని అనుమతులు తీసుకోవాలని అన్నారు. ప్రయాణికులకు, సామాన్యులకు, ఇతర మత్తస్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా మండపాలు ఏర్పాటు చేయడం మంచిది అని తెలిపినారు. శాంతి సామరస్యాల ప్రతీకగా ఉత్సవాలు ఉండాలని అన్నారు, మండపాల వద్ద నిబంధనలు పాటించాలి, పోలీసు అనుమతులు తీసుకోవాలని కోరారు. శాంతి, సామరస్యానికి మనం పాటుపడాలి, సోదరభావంతో అందరూ కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకోవాలి, జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుంది, ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

పోలీసు సూచనలు,

రోడ్ల ఆక్రమించి గణేష్ మండపాలు ఏర్పాటు చేయవద్దు. డీజే లకు పెట్టడానికి, బాణాసంచా కు అనుమతి లేదు. మండపాలు ఏర్పాటు చేసే స్థలం పబ్లిక్ స్థలం అయితే సంబంధిత గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ అనుమతి పత్రం తీసుకోవాలి. ప్రవేట్ వ్యక్తుల స్థలం అయితే స్థలం యొక్క యజమాని అనుమతి పత్రం తీసుకోవాలి. ఉత్సవాలు ముగిసే వరకు ఉత్సవ కమిటీ సభ్యులు 24 గంటలు మండపాల వద్ద అందుబాటులో ఉండాలి. మండపాల వద్ద వచ్చి పోయే మార్గాల్లో సీసీ కెమెరాలు అమర్చాలి. భక్తులు వచ్చిపోయే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలి. ట్రాఫిక్ అంతరాయం కలిగించొద్దు. విద్యుత్ శాఖ అనుమతి ఉండాలి. వివాదాస్పద స్థలాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేయొద్దు.

ఇతరులను రెచ్చగొట్టే విధంగా, వివాదాస్పదంగా మండపాల వద్ద ప్రసంగాలు చేయవొద్దు.

మండపాల వద్ద భక్తి సంబంధిత పాటలు మాత్రమే ప్రసారం చేయాలి.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన అనుమతి అర్జీదారులు, ఉత్సవకమిటీ సభ్యులే బాధ్యత వహించాలి. నిబంధనలు పాటించాలి.

# కాల్వఒడ్డు శ్రీ అభయాంజనేయ స్వామికి అభిషేకాలు ఆకు పూజలు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గ చిలుకూరు మండల కేంద్రంలోని

చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం చేసుకుని , ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేస్తూ మొక్కుబడి తో స్వామి వారి కి ప్రత్యేక ఆకు పూజలు, ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు. ఈరోజు అన్నదాతలు బోనకల్లు,గ్రామ వాస్తవ్యులు శ్రీ బొల్లగాని వెంకటేశ్వర్లు, వెంకమ్మ, కుటుంబ సభ్యులు ఎలమంద రమాదేవి దంపతులు, కుమారులు సాయి ఉత్తేజ్, జయ ఉమేష్ లు,అన్నప్రసాదాన్ని చేయించినారు. సందర్భంగా స్వామి వారి దివ్య దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజను నిర్వహించారు. ఇట్టి అన్నదాతలు స్వామి వారి కి ప్రత్యేకంగా ఆకు పూజలు నిర్వహించారు. ఈరోజు ఆలయానికి కోదాడ సీ.ఐ. రజితా రెడ్డి, చిలుకూరు ఎస్సై . సురేష్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి



ఆలయం చైర్మన్, కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యంలో ఆలయం అర్చకులు స్వామి వారి ఆశీస్సులు అందజేసే కలిసి శాలువా కప్పి మెమోంటో అందజేశారు.తదనంతరం మధ్యాహ్నం భక్తులు కు స్వామి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.దేవాలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం ప్రసాదం కార్యక్రమం లో ఆలయం కమిటీ చైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు బొబ్బా.సమ్మిరెడ్డి, కట్టెకోల చంద్రయ్య, వీరభద్రం, శ్రీనివాస్ రావు, గోపయ్య, పాల్గొన్నారు. రోజా భవాని, మంగమ్మ, పద్మ, లావణ్య, వారి స్వహస్తాలతో అన్నప్రసాదాన్ని సిద్ధం చేసి అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఇట్టి కార్యక్రమం లో చిలుకూరు గ్రామస్థులు, కోదాడ, హుజూర్ నగర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఆలయం సంప్రదాయం ప్రకారం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య, సహాయ అర్చకులు శ్రీరామ్ ఆచార్య , స్వామి వారి ఆశీస్సులు తో మెమెంటో తో సత్కరించి అందజేశారు.

# పిచ్చి కాలువ పనులు బాగు చేయొచ్చండి రైతు కోపూరు సుభాని






**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు గ్రామంలోని సత్తనపల్లి అమరావతి రోడ్డు మార్గంలో రత్నబాబు ప్లాట్ల పరిసరాల వద్ద ఉన్న పిచ్చి కాలువను చివరిదాకా రైతులకు నీరు అందే విధంగా బాగు చేయించాలని పెద్దకూరపాడు గ్రామ రైతులు కోపూరి సుభాని పలువురు రైతులు మంగళవారం కోరారు రోడ్డుకు ఇరువైపులా కాలవ పనులు తూర్పు వైపు 100 గజాలు పడమర వైపు 100 గజాలు బాగు చేసి వదిలారని ఆవేదన వ్యక్తం చేశారు రైతుల భూములు చివర దాకా ఉన్నాయని అంతవరకు నీళ్ళ అందించాలని తెలిపారు నియోజకవర్గంలో కాలవల్లో నాచు పిచ్చి మొక్కలు ఎమ్మెల్యే ఆదేశాలతో తొలగించే కార్యక్రమంలో భాగంగా ఈ కాల్వ పనులు కూడా త్వరితగతిన చేపట్టి రైతుల సమస్యలను అధికారులు పట్టించుకోవాలని కోపూరి సుభాని అన్నారు

# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

జన్నారం,ఆగస్టు12 ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదువాలని క లెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మం గళవారం మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలతో పాటు క వ్వాల్ గ్రామంలోని గిరిజన ఆశ్రమ బా లికల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహించారు. ఈసందర్భంగా వి ద్యార్థుల వద్దకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. ప్రతి వి ద్యార్థి కష్టపడి చదువాలని ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ సదుపాయాలు కల్పిస్తుంద న్నారు. విద్యార్థులను ఒక్కొక్కరిగా ప్ర శ్నలు అడిగారు. పుస్తకాల్లో ఉన్న పా ఠ్యాంశాలపై పూర్తి స్థాయిలో అవగాహ న ఉండాలని పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న మెను ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలన్నారు. బాలికల పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సీజనల్ వ్యాధుల




పట్ల జాగ్రత్తగా ఉండాలన్నా రు. ఆయన వెంట తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డితో పాటు ఆయా పాఠశా లల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సినిమా



## ఈ పాపను గుర్తు పట్టారా? ఇప్పుడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్

పై ఫొటోలో క్యూట్ గా కనిపిస్తున్న పాపను గుర్తు పట్టారా? ఇప్పుడామె సినిమా ఇండస్ట్రీలో ది మోస్ట్ గ్లామరస్ హీరోయిన్లలో ఒకరు. తెలుగు, తమిళ్‌తో పాటు హిందీలోనూ వరుసగా సినిమాలు చేస్తోందీ అందాల తార. నటన కంటే తన గ్లామర్ తోనే ఎక్కువగా ట్రెండ్ అవుతోందీ ముద్దుగుమ్మ. అందుకే తనకు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ. ఈ బ్యూటీ సినిమా ఇండస్ట్రీకి వచ్చి సుమారు పదేళ్లవుతోంది. పట్టుమని పది సినిమాలు కూడా చేయలేదు. కానీ ఎక్కువగా స్టార్ హీరోల సినిమాలు క్రేజీ ప్రాజెక్టులోనే నటించింది. ఇప్పటివరకు ఎక్కువగా కన్నడ, మలయాళ, తమిళ సినిమాల్లోనే ఎక్కువగా సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ త్వరలోనే నేరుగా ఒక తెలుగు సినిమాతో మన ముందుకు రానుంది. అది కూడా పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ తో కలిసి. ఇప్పటికే చాలా మందికి అర్థమై ఉంటుంది మనం ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో? అని. యస్. ఆమె మరెవరో కాదు మలయాళ ముద్దుగుమ్మ మాళవికా మోహనన్. ఇటీవలే తన పుట్టిన రోజును సెలబ్రేట్ చేసుకుందీ అందాల తార. ఈ నేపథ్యంలోనే మాళవిక చిన్నప్పటి ఫొటోలు, వీడియోలు నెట్టింట బాగా వైరలయ్యాయి.ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్ కుమార్తెనే మాళవిక. గతంలో బాలీవుడ్ లో 'డాన్', 'తలాష్', 'ఫుక్రీ' 'రయీస్' తదితర హిట్ సినిమాలకు కేయూ మోహనన్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరించారు. ఇక మాళవిక విషయానికి వ స్తే.. కేరళలో పుట్టినా ఎక్కువగా ముంబైలోనే పెరిగింది. నిర్ణయకం అనే కన్నడ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత నాను మట్టు వరలక్ష్మి , బియాండ్ ది క్లౌడ్స్ , పేట తదితర హిట్ సినిమాల్లో నటించింది. రజనీకాంత్, విజయ్, ధనుష్, విక్రమ్ స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుంది.ప్రస్తుతం ప్రభాస్ %-% మారుతి కాంబోలో వస్తున్న ది రాజా సాబ్ మూవీతో తెలుగు ఆడియెన్స్ ను పలకరిస్తోంది మాళవిక. ఇదే ఆమెకు మొదటి తెలుగు స్ట్రెయిట్ సినిమా. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాది చివరిలో రిలీజ్ కానుంది. ది రాజా సాబ్ తో పాటు మరికొన్ని సినిమాలు ఈ ముద్దుగుమ్మ చేతిలో ఉన్నాయి.



## వీరికి కొబ్బరి నీళ్లు విషంతో సమానం.. తాగారో కథ కంచికే!

కొబ్బరి నీరు ప్రకృతి అందించిన అమృతం. కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి ఎంతో మంచిది. అందుకే వీటిని అన్ని వయసుల వారు తాగుతుంటారు. అయితే కొబ్బరి నీళ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి వ్యాయామం చేసిన తర్వాత తక్షణ శక్తి కోసం వీటిని తాగొచ్చు. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అంతే కాదు చర్మ కాంతిని పెంచడం నుంచి జీర్ణక్రియ వరకు, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. కానీ అమృతం లక్షణాలతో కూడిన ఈ పానీయం కొందరికి మాత్రం విషంతో సమానం. అంటే ఈ సహజ పానీయం కొంతమంది ఆరోగ్యాన్ని మరింత దిగజార్చి ప్రాణాంతకంగా మారుతుంది. కాబట్టి కొబ్బరి నీళ్లు ఎవరికి మంచిది కాదో ఇక్కడ తెలుసుకుందాం..మధుమేహ వ్యాధిగ్రస్తులు

కొబ్బరి నీళ్లలో సహజ చక్కెర ఉంటుంది. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. ఒక చిన్న గ్లాసు (అంటే 200 మి.లీ)లో దాదాపు 6 నుంచి 7 గ్రాముల చక్కెర ఉంటుంది. ఇది పండ్ల రసాల కంటే తక్కువ. కానీ ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. అందుకే డయాబెటిస్ లేదా ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారు తక్కువ పరిమాణంలో మాత్రమే కొబ్బరి నీళ్లు తాగాలి. లేదంటే రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ముఖ్యంగా కొన్ని కొబ్బరి నీళ్లలో చక్కెర కలిపి తాగారో.. పరిస్థితిని మరింత దిగజార్చుతుంది. కాబట్టి డయాబెటిస్ ఉంటే కొబ్బరి నీళ్ళు తాగే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.

అలెర్జీలు



అలెర్జీలు ఉంటే మరింత జాగ్రత్తగా ఉండాలి. కొబ్బరి నీళ్లకు అలెర్జీలు చాలా అరుదుగా ఉన్నప్పటికీ, తగినంత జాగ్రత్తగా ఉండాలి. కొంతమందికి కొబ్బరి నీళ్ళు తాగిన వెంటనే చర్మంపై దురద, వాపు, ఎరుపు రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని సందర్భాల్లో ఇది శ్వాస తీసుకోవడంలో కూడా సమస్యలను కలిగిస్తుంది. పిల్లలకు కొబ్బరి నీళ్ల అలెర్జీలు వచ్చే అవకాశం మరింత ఎక్కువగా ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. కొబ్బరి నీళ్ళు తాగిన తర్వాత మీకు ఏవైనా అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.మూత్రపిండాల సమస్యలు

మూత్రపిండాల సమస్యలు ఉన్నవారికి కొబ్బరి నీరు మంచిది కాదు. కొబ్బరి నీళ్లలో పొటాషియం ఉంటుంది. ఇది ఆరోగ్యవంతులకు మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారికి ఇది ప్రమాదకరం. దెబ్బతిన్న మూత్రపిండాలు అదనపు పొటాషియంను ఫిల్టర్ చేయడానికి అధికంగా కష్టపడతాయి. ఇది రక్తంలో పేరుకుపోతుంది. ఇది హైపర్‌కలేమియాకు కూడా దారితీస్తుంది. కండరాలు, గుండెను ప్రభావితం చేసే పరిస్థితి కూడా తలెత్తుతుంది. బలహీనత, వికారం తీవ్రమైన సందర్భాల్లో క్రమరహిత హృదయ స్పందన లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.

జలుబు, ఫ్లూ ఉన్నవారికి తగదు

జలుబు, ఫ్లూ ఉన్నప్పుడు కొబ్బరి నీళ్లు తాగడం అంత మంచిది కాదు. ఎందుకంటే ఇది శరీరాన్ని త్వరగా చల్లబరుస్తుంది. కాబట్టి వేసవి రోజుల్లో తాగడానికి బాగున్నప్పటికీ జలుబు, దగ్గుతో బాధపడేవారికి ఇది మంచిది కాదు. దీని చల్లబరిచే స్వభావం శ్లేష్మం మొత్తాన్ని పెంచడమే కాకుండా శరీరానికి వెచ్చదనం అవసరమైనప్పుడు శరీరాన్ని చల్లబరుస్తుంది. కాబట్టి అనారోగ్యంతో, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు కొబ్బరి నీళ్లకు బదులుగా అల్లం టీ లేదా వేడి సూప్‌లు తాగడం మంచిది.

అధిక రక్తపోటు ఉన్నవారికీ డేంజర్

అధిక రక్తపోటు ఉంటే జాగ్రత్తగా ఉండాలి. కొబ్బరి నీళ్ళలోని పొటాషియం కంటెంట్ కారణంగా రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుందని చెబుతారు. అయితే రక్తపోటు మందులు ముఖ్యంగా %ాజజు% ఇన్హిబిటర్లు లేదా పొటాషియం-స్పేరింగ్ డైయూరిటిక్స్ తీసుకునే వారికి కొబ్బరి నీళ్ళు ప్రమాదకరం. ఈ మందులు పొటాషియం స్థాయిలను పెంచుతాయి. కొబ్బరి నీళ్ళు వాటిని మరింత పెంచుతాయి. ఇది ఛాతీ నొప్పి, కండరాల తిమ్మిరి, క్రమరహిత హృదయ స్పందనకు కారణమవుతుంది.



## అశ్విన్‌తో స్కామర్ ప్రాంక్.. విరాట్ కోహ్లీ నెంబర్ కోసం ప్రయత్నం..

క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్‌తో ఓ స్కామర్ ప్రాంక్ చేయడానికి ప్రయత్నించాడు. ఆ స్కామర్, అశ్విన్‌నుంచి విరాట్ కోహ్లీ నంబర్ కావాలని అడిగాడు. అయితే, ఈ విషయాన్ని అశ్విన్ ఎలా కనిపెట్టాడు, ఆ తర్వాత ఏం జరిగిందో తెలుసుకుందాం. ఐపీఎల్ 2025 తర్వాత ఈ సంఘటన జరిగింది. స్కామర్ న్యూజిలాండ్ ఓపెనర్ డెవాన్ కాన్వే పేరు చెప్పి అశ్విన్‌తో చాట్ చేశాడు. మరికొంత సేపటికి, అతను మరో ఇద్దరు భారత ఆటగాళ్ల నంబర్ అడగడంతో అశ్విన్‌కు అనుమానం వచ్చింది.

ఐపీఎల్ 2025 తర్వాత ఒక వ్యక్తి తనకు మెసేజ్ చేసి, తాను న్యూజిలాండ్ ఓపెనర్ డెవాన్ కాన్వే అని చెప్పాడని రవిచంద్రన్ అశ్విన్ తన సోషల్ మీడియా వీడియోలో వివరించారు. ఆ వ్యక్తితో కొద్దిసేపు మాట్లాడిన తర్వాత.. తాను విరాట్ కోహ్లీ నంబర్ మిస్ చేసుకున్నానని, నంబర్ ఇవ్వగలరా అని అడిగారని అశ్విన్ చెప్పారు. అప్పటికే అశ్విన్‌కు అనుమానం వచ్చినప్పటికీ, ఆ వ్యక్తికి కోపం వస్తుందేమోనని నేరుగా అడగలేదు. ఆ వ్యక్తికి అశ్విన్ ఒక నంబర్ ఇచ్చి అది విరాట్ కోహ్లీ నెంబర్ అని చెప్పాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి "మరో కొన్ని నెంబర్లు కూడా పోయాయి, అవి కూడా ఇస్తారా?" అని అడిగాడు. అప్పుడు అశ్విన్ "ఎవరివి?" అని అడిగితే, ఆ వ్యక్తి రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనీ నెంబర్లు కావాలని చెప్పాడు. దీంతో అది ప్రాంక్ అని అశ్విన్‌కు ఖచ్చితంగా అర్థమైంది. అప్పుడు అశ్విన్ ఆ వ్యక్తిని ఒక ప్రశ్న అడిగారు. ఈ సంవత్సరం నేను నీకు ఇచ్చిన బ్యాట్ ఎలా ఉంది? అని అడిగారు. అందుకు ఆ వ్యక్తి చాలా బాగుంది అని సమాధానం ఇచ్చాడు. తాను డెవాన్ కాన్వేకు ఎప్పుడూ బ్యాట్ ఇవ్వలేదని అశ్విన్‌కు తెలుసు. దీంతో అబద్ధం చెబుతున్నాడని తెలిసి వెంటనే ఆ వ్యక్తిని బ్లాక్ చేశాడు.ఇలాంటిదే మరో సంఘటన ఛత్తీస్‌గఢ్‌లో కూడా జరిగింది. గరియాబంద్ జిల్లాకు చెందిన మనీష్ బీసీ అనే యువకుడు ఒక కొత్త సిమ్ కొనుగోలు చేశాడు. ఆ నంబర్ గతంలో భారత క్రికెటర్ రజత్ పాటిదార్ పేరు మీద రిజిస్టర్ అయి ఉంది. దీంతో ఆ నంబర్‌కు విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్ వంటి క్రికెటర్ల నుంచి ఫోన్ కాల్స్ వచ్చాయి. మొదట దాన్ని జోక్‌గా భావించిన మనీష్‌కు, తర్వాత పోలీసులు వచ్చి విషయం చెప్పడంతో సీరియస్‌నెస్ అర్థమైంది. రజత్ పాటిదార్ మధ్యప్రదేశ్ సైబర్ సెల్, గరియాబంద్ పోలీసుల సహాయంతో తన పాత నంబర్‌ను తిరిగి పొందారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..